- తప్పుడు ప్రకటనలు ఇస్తే కోచింగ్ సెంటర్లు మూతే
- 6జీ టెక్నాలజీతో సంతానోత్పత్తి సమస్యలు
- ఒక్కో ఎమ్మెల్యేకు బీజేపీ 50 కోట్లు ఆఫర్: సిద్ధూ
- భారత్‌లో తొలి హైడ్రోజన్ రైలు సిద్ధం!
- శబరిమల భక్తుల కోసం ఏఐ చాట్‌బోట్

... లోపలి పేజీల్లో

మన రాష్ట్రం మన పత్రిక

నమస్తే తెలంగాణ

NAMASTE TELANGANA

నమస్తే తెలంగాణ నిపుణ Guide to Excellence

పోటీ పరీక్షలు, అకడమిక్‌కు సంబంధించిన మెటీరియల్ నేటి 'నిపుణ' ఈ పేపర్‌లో..

గురువారం THURSDAY 14.11.2024 | కరీంనగర్ KARIMNAGAR | పేజీలు: 14 Pages: 14 | సంపుటి (Volume): 14 ‖ సంచిక (Issue): 139 ‖ వెల (Price) రూ.6.50

PUBLISHED FROM KARIMNAGAR • HYDERABAD • WARANGAL • KHAMMAM • NALGONDA • MAHABUBNAGAR • NIZAMABAD

www.ntnews.com /ntdailyonline

గురువారం, సూర్యోదయం: 6-21, సూర్యాస్తమయం: 5-40. శ్రీ క్రోధి నామ సంవత్సరం దక్షిణాయనం శరత్ రుతువు కార్తిక మాసం శుక్ల పక్షం తిథి: త్రయోదశి ఉదయం 9-43 వరకు, తదుపరి చతుర్దశి మర్నాడు ఉదయం 6-19 వరకు. నక్షత్రం: అశ్విని రాత్రి 12-32 వరకు. వర్జ్యం: రాత్రి 9-01 నుంచి రాత్రి 10-25 వరకు. రాహుకాలం: పగలు 1-25 నుంచి పగలు 2-49 వరకు. దుర్ముహూర్తం: ఉదయం 10-07 నుంచి ఉదయం 10-52 వరకు, పునర్ దుర్ముహూర్తం: పగలు 2-38 నుంచి పగలు 3-23 వరకు. అమృతకాలం: సాయంత్రం 6-08 నుంచి రాత్రి 7-33 వరకు.

పట్నం నరేందర్‌రెడ్డి అరెస్ట్

బీఆర్ఎస్ నేతకు పోలీసు నిర్బంధం

14 రోజుల రిమాండ్ విధించిన కోర్టు

కేబీఆర్ పార్కులో వాకింగ్ చేస్తుండగా అదుపులోకి

డీటీసీలో నాలుగు గంటలపాటు పట్నం విచారణ

నరేందర్‌రెడ్డిని చర్లపల్లి జైలుకు తరలించిన పోలీసులు

వికారాబాద్, నవంబర్ 13 (నమస్తే తెలంగాణ): ఫార్మా విలేజ్ కోసం భూసేకరణలో భాగంగా ప్రజాభిప్రాయ సేకరణకు లగచర్ల వెళ్లిన అధికారులపైకి రైతులు ఎదురుతిరిగిన ఘటనలో అరెస్ట్‌లు కొనసాగుతున్నాయి. ఇప్పటికే లగచర్ల గ్రామానికి చెందిన 20 మంది రైతులను రిమాండ్ చేసిన పోలీసులు బుధవారం కొడంగల్ మాజీ ఎమ్మెల్యే పట్నం నరేందర్‌రెడ్డిని అరెస్ట్ చేశారు. హైదరాబాద్‌లోని కేబీఆర్ పార్కులో ఉదయం వాకింగ్ చేస్తుండగా నరేందర్‌రెడ్డిని పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. అనంతరం 10 గంటలకు వికారాబాద్ జిల్లా కేంద్రంలోని పోలీస్ శిక్షణా కేంద్రానికి తీసుకువచ్చి ఐజీ సత్యనారాయణ, జిల్లా ఎస్పీ నారాయణరెడ్డి ఆధ్వర్యంలో మధ్యాహ్నం 2 గంటల వరకు విచారించారు. అనంతరం ఆయనను తొలుత పరిగి పోలీస్‌స్టేషన్‌కు ఆపై కొడంగల్‌లోని ప్రభుత్వ దవాఖానకు తీసుకెళ్లి వైద్య పరీక్షలు చేయించారు. ఆ తరువాత కొడంగల్ కోర్టులో నరేందర్‌రెడ్డిని హాజరుపర్చగా, కోర్టు 14 రోజుల ›3వ పేజీలో

మంత్రుల వాదన.. పోలీసుల ఖండన ›3

ఘటన రోజు ఒకే ఒక్క ఫోన్‌కాల్.. 84 సార్లు అంటూ కాంగ్రెస్ తప్పుడు ప్రచారం

రేవంత్ భూ దాహం

మ్యాక్స్ బీన్ కంపెనీ విస్తరణ కోసం రైతుల భూములు లాక్కుంటున్నరు

ఎస్సీ, ఎస్టీ, బీసీల భూముల్లో రియల్ ఎస్టేట్ దందాకు యత్నం

రైతన్నకు ద్రోహం

మంచీమార్బలంతో వచ్చిన సీఎం రేవంత్ సోదరుడు తిరుపతిరెడ్డిని ఆహ్వానించి కలెక్టరేట్‌లోకి తీసుకెళ్తున్న ప్రతీక్ జైన్

రేవంత్ అన్నకు కలెక్టర్ స్వాగతం

చాంబర్ నుంచి బయకు వచ్చి మరీ స్వాగతం పలికిన ప్రతీక్ జైన్ ›10

రేవంత్ సోదరుడికి సీఎం ప్రొటోకాల్

పట్నం నరేందర్‌రెడ్డి ఏమైనా టెర్రరిస్టా?

కిడ్నాప్ చేసినట్టు అరెస్టు ఎలా చేస్తరు?

కేబీఆర్ పార్కులో వాకింగ్ చేస్తున్న మాజీ ఎమ్మెల్యే పట్నం నరేందర్‌రెడ్డిని మఫ్టీలో ఉండి పది మంది గూండాల మాదిరిగా ఎత్తుకు వెళ్తే అది అరెస్టంటరా? లేక కిడ్నాపా?. ఆయనేమైనా టెర్రరిస్టా? నరేందర్‌రెడ్డి భార్యకైనా కనీసం అరెస్టు సమాచారం ఇచ్చిండ్రా? పోలీసులే సమాధానం చెప్పాలి. -కేటీఆర్

జూబ్లీహిల్స్‌లోని పట్నం నరేందర్‌రెడ్డి నివాసంలో ఆయన తల్లి, సతీమణి ప్రతిని పరామర్శిస్తున్న కేటీఆర్. చిత్రంలో సబిత

- 'ఇందిర'ఎమర్జెన్సీ సర్కారును తలపిస్తున్న రేవంత్
- అందుకే ఇంటర్నెట్ ఆపేసి మరీ రైతన్నల అరెస్టు
- సురేశ్ మా కార్యకర్తే.. భూమి కోసమే ప్రశ్నించాడు
- సీఎం సొంత నియోజకవర్గంలో రైతులు అరెస్టు అవుతుంటే మహారాష్ట్రలో రేవంత్‌రెడ్డి ప్రచారం
- రేవంత్‌కు ఒంటరిగా కొడంగల్ వెళ్లే దమ్ముందా?
- లగచర్ల రైతులకు అండగా ఉంటాం: కేటీఆర్

హైదరాబాద్, నవంబర్ 13 (నమస్తే తెలంగాణ): రేవంత్‌రెడ్డి అల్లుడికి చెందిన మ్యాక్స్ బీన్ కంపెనీ విస్తరణ కోసమే కొండగల్‌లో రైతుల భూములు లాక్కుంటున్నారని, తన అల్లుడి కోసమే ముఖ్యమంత్రి భూదందాకు తెరలేపారని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ మండిపడ్డారు. ఫార్మా సిటీని వదిలి రేవంత్‌రెడ్డి మూర్ఖ నిర్ణయాలు తీసుకున్న కారణంగానే ప్రజలు తిరగబడుతున్నారని, ఇందులో ఎవరి కుట్రా లేదని స్పష్టంచేశారు. కొడంగల్‌లో ఫార్మా విలేజ్ విషయంలో ఆరు నెలల నుంచే ప్రజలు వ్యతిరేకిస్తున్నారని, భూములను తన్ని తీసుకుంటామని రైతులను సీఎం సోదరుడు తిరుపతిరెడ్డి బెదిరించిన ఆడియో తమ వద్ద ఉన్నదని గుర్తుచేశారు. ముఖ్యమంత్రి భరతం పట్టేపని కొండగల్ నుంచే ప్రారంభిస్తామని హెచ్చరించారు. రైతులను లాక్కొచ్చి అర్ధరాత్రి అరెస్టు చేశారని, ఇంట్లో వేడుకలు, కార్యక్రమాలు ఉన్నా ఇంటర్నెట్ బంద్ పెట్టి రైతులను అరెస్ట్ చేసి వాళ్లను ఇబ్బంది పెట్టారని విమర్శించారు. ఇది ఇందిరమ్మ ఎమర్జెన్సీ రాజ్యాన్ని తలపిస్తున్నదని ఆగ్రహం ›2వ పేజీలో

నిండు గర్భిణినీ కనికరించని పోలీసులు ›10

కాళ్లు పట్టుకున్నా భర్తను వదలని వైనం

నా భర్త ఏ పోలీస్ స్టేషన్‌లో ఉన్నడో తెల్వది

అన్నదాతలపై హత్యాయత్నం కేసు నమోదు

వికారాబాద్ డీఎస్పీ ఫిర్యాదుపై కేసులు

కలెక్టర్, ఇతర ప్రభుత్వ ఉద్యోగులపై దాడి చేసి హత్యకు ప్రయత్నించారు ›10

కావాలనే వారిని గ్రామంలోకి తీసుకెళ్లారు

రాళ్లు, కర్రలతో గుమికూడి దాడిచేశారు

రిమాండ్ రిపోర్టులో పోలీసుల ఆరోపణ

రైతులపై జీవితఖైదు పడే సెక్షన్లు నమోదు

- ఆటో అన్న భిక్షాటన

అధికారంలోకి వస్తే ఏడాదికి రూ. 12 వేలు ఇస్తామని హామీ ఇచ్చి ఏడాది అవుతున్నా ప్రభుత్వం ఆ ఊసే ఎత్తకపోవడం ఆటో కార్మికులు ఆగ్రహంతో రగిలిపోతున్నారు. ప్రభుత్వ వైఖరికి నిరసనగా 12 రోజులపాటు నిరసనలు చేపట్టాలని నిర్ణయించారు. ఈ నెల 21న మహాధర్నా నిర్వహించబోతున్నారు. అప్పటి వరకు రోజుకో నిరసనతో ప్రభుత్వంలో చలనం తెప్పించాలని నిర్ణయించారు.

అందులో భాగంగా బుధవారం సికింద్రాబాద్ రైల్వేస్టేషన్, ఇమ్లీబన్ బస్టాండ్, నాచారం ప్రాంతాల్లో ఆటో జేఏసీ ప్రతినిధులు భిక్షాటన చేపట్టారు. బస్సుల్లోనూ భిక్షాటన చేస్తూ తమ సమస్యలను ప్రయాణికులకు వివరించారు. మోసపూరిత హామీలతో అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ పార్టీ తమ బతుకులను రోడ్డుపై పడేసిందని ఆవేదన వ్యక్తంచేశారు. తమ సమస్యలను పరిష్కరించకుంటే ఆందోళనను ఉధృతం చేస్తామని హెచ్చరించారు.

- నేతన్న బలవన్మరణం

మరో నేత కార్మికుడి ఆత్మహత్య

ఆర్థిక ఇబ్బందులతో ఉరేసుకున్న కొమురయ్య ›8

సాంచాలపై సావు సప్పుళ్లు

సిరిసిల్లలో నేతన్నల మృత్యుఘోష

ఉరితాళ్లు పేనుతున్న వస్త్ర పరిశ్రమ ›8

11 నెలల్లో 13 మంది బలవన్మరణం

ధాన్యంపై కేర్‌లెస్.. మద్యంపై ఫోకస్

- రైతన్న ఆగ్రహోదగ్రం

ధాన్యాన్ని కొనేందుకు మిల్లర్లు మొండికేయడంతో బుధవారం నల్లగొండ జిల్లా వేములపల్లి మండలం నార్కట్‌పల్లి - అద్దంకి రహదారిపై ముళ్లకంపలు అడ్డంగా వేసి ఆందోళన చేస్తున్న రైతులు.. అడ్డుకుంటున్న పోలీసులు

కల్లాల్లో రైతుల గోస పట్టని రేవంత్

తాగుబోతుల రాష్ట్రంగా చేయాలన్నదే ముఖ్యమంత్రి తాపత్రయం

భూమ్మీద తిరిగితే గ్యారెంటీలపై నిలదీస్తరని గాలిమోటర్లలో తిరుగుతున్నరు

వడ్లే కొంటలేరని రైతులు ధర్నాలు చేస్తుంటే బోనస్ ఇస్తున్నమని రేవంత్ డబ్బా

హరీశ్‌రావు మండిపాటు.. మర్రిగూడ కొనుగోలు కేంద్రం పరిశీలన ›13

భూమ్మీద తిరిగితే ప్రజలు ఆరు గ్యారెంటీల గురించి అడుగతారని భయపడి ముఖ్యమంత్రి, మంత్రులు గాలి మోటర్లలో తిరుగుతున్నరు.. మహారాష్ట్రకు పోయి రేవంత్‌రెడ్డి పచ్చి అబద్ధాలు ప్రచారం చేస్తున్నరు. తెలంగాణ రైతులకు రుణమాఫీ చేశామని, వడ్లకు బోనస్ ఇస్తున్నామని చెప్పి అక్కడి ప్రజలను కూడా మోసం చేసే ప్రయత్నం చేస్తున్నరు.

-హరీశ్‌రావు

తెలంగాణ, ఏపీలో రెండు రోజులు వర్షాలు ›7



అంబర్‌పేట బతుకమ్మకుంటలో రంగనాథ్‌ను అడ్డుకుంటున్న స్థానికులు

మళ్లీ హైడ్రా కూల్చివేతలు!

ప్రభుత్వ స్థలాలపై దృష్టిపెట్టిన అధికారులు

రోడ్డు కబ్జాలంటూ జేసీబీలతో హల్‌చల్

భయాందోళనకు గురవుతున్న స్థానికులు ›8

బుల్డోజర్లకు బ్రేకులు ›11

నో టీసులు ఇవ్వకుండా ఆస్తులు కూల్చొద్దు

అప్పీల్, జవాబు చెప్పకునే అవకాశం ఇవ్వాలి

అధికారులు జడ్జీల్లా మారి శిక్షలు వేయొద్దు

అక్రమంగా కూలిస్తే జీతం నుంచి పరిహారం

ఆస్తుల కూల్చివేతలపై సుప్రీంకోర్టు కీలక తీర్పు

కూల్చివేతలపై రాష్ట్రాలకు మార్గదర్శకాలు జారీ

బీసీ సర్వే సరే.. నివేదిక వచ్చేనా?

ఇప్పటికే బీహార్, ఏపీ, కర్ణాటకలో కులగణన అయినా ఒక్క రాష్ట్రంలోనూ వెలువడని నివేదిక

చట్టాలు అడ్డుగా నిలవడమే ప్రధాన కారణం

రాష్ట్రాలకు పరిమితులు విధించిన రాజ్యాంగం

కేంద్రం అనుమతులుంటేనే వెలుగులోకి..

జనగణన చేపట్టే అధికారం కేంద్రానిదే!

ఇంటింటి సర్వే గణనలో అడ్డగోలుగా వ్యవహరిస్తున్న రాష్ట్ర ప్రభుత్వం ›14